క్లుప్తంగా

సభలకు అనుమతి తప్పనిసరి


డీఎస్పీ వివేకానంద

శ్రీకాకుళం క్రైమ్: శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ఊరేగింపులు, నిరసనలు, బంద్‌లు నిర్వహించాలంటే పోలీసుల అనుమతులు తప్పనిసరిగా ఉండాల్సిందేనని డీఎస్పీ సీహెచ్ వివేకానంద స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ పార్టీలు, మతసంస్థలు, కులసంఘాలు, ప్రజా, విద్యార్థి, ఉద్యోగ, ఇతరత్రా సంఘాలు నిర్దేశించిన అనుమతులకు వారం రోజులు ముందుగానే సమీప పోలీస్‌స్టేషన్ ఎస్ఐకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమతి వచ్చాక భద్రతా ఏర్పాట్లు, కార్యక్రమం తేదీ, ప్రదేశం తదితర వివరాలు తెలియజేయాలన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఉపన్యాసాలు, హింసాత్మక పోస్టర్లు ప్రదర్శించబోమని రాతపూర్వక హామీ ఇవ్వాలని స్పష్టం చేశారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం


జ్యోతికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): తమతో పాటు కలిసి చదువుకుని ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతున్న బలగ బావాజీనగర్‌కు చెందిన ఇచ్ఛాపురపు జ్యోతికి స్నేహితులు అండగా నిలిచారు. బలగ మున్సిపల్ హైస్కూల్ 1997–98 బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం రూ. 51 వేలు సాయంగా అందజేశారు.

కోర్సుల బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న వీసీ కె.ఆర్ రజిని

ఎచ్చెర్ల: సామాజిక శాస్త్ర బోధన కోర్సుల బలోపేతానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు డాక్టర్ బీఆర్ఏయూ వైస్ చాన్సలర్ కె.ఆర్.రజిని తెలిపారు. నూతన విద్యావిధానం, రాష్ట్ర ఉన్నత విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యూజీ, పీజీ కోర్సుల్లో నూతన బోధన అంశాలను ప్రవేశపెట్టేందుకు వర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ శుక్రవారం సంయుక్త సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.సుజాత, సిబ్బంది అనూరాధ, సీహెచ్ రాజశేఖర్, కె.స్వప్నవాహిని, మోహన్‌బాబు, జగదీశ్వరరావు, గిరిజా, శంకరరావు, కామరాజు, చిరంజీవులు, ధనుంజయరావు తదతరులు పాల్గొన్నారు.

టి.డి.వలసలో జ్వరాలపై ఆరా


జ్వరాలపై ఆరా తీస్తున్న అధికారులు

జి.సిగడాం: టి.డి.వలసలో ఇటీవల జ్వరాలు విజృంభించిన నేపథ్యంలో ఎంపీడీఓ గుంటముక్కల రామకృష్ణారావు, వైద్యాధికారులు బుడుమూరు యశ్వంత్, పేకల సుమబిందు శుక్రవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి జ్వరాలపై ఆరా తీశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ సత్యంనాయుడు, ఏఎన్ఎం చిన్ని, ఎంఎల్‌హెచ్‌పీ దివ్యరాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మె తాత్కాలిక విరమణ


కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్, కమిషనర్ ప్రసాదరావు

శ్రీకాకుళం: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో 51 రోజులుగా చేపడుతున్న సమ్మెను తాత్కాలికంగా విరమించినట్లు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వై.శ్యామలరావు, ఆర్.సతీష్ తెలిపారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కొనసాగిస్తున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గొండు శంకర్, కమిషనర్ ప్రసాదరావు సందర్శించి డిమాండ్లు అడిగి తెలుసుకున్నారు. సీఎంఅండ్ డీఎంఏ, రాష్ట్ర మంత్రుల ఉప సంఘంతో రాష్ట్ర యూనియన్ నాయకులు చర్చలు జరిపినట్లు తెలిపారు. ఈ మేరకు సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నామని, న్యాయం జరగకపోతే సమ్మె తప్పదని స్పష్టం చేశారు.

ట్రిపుల్ ఐటీలో పారిశుద్ధ్య పనులు

ఎచ్చెర్ల : జాతీయ సేవా పథకంలో భాగంగా శుక్రవారం ఎచ్చెర్లలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. చెత్తాచెదారాలు, పిచ్చిమొక్కలు తొలగించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ముని రామకృష్ణ, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, సేవా పథకం కో–ఆర్డినేటర్ పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం అధికారి వి.సింహాచలం, టి.ఆసిరినాయుడు, పద్మావతి, గాయత్రి, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.


డీసీసీబీ కాలనీ ప్రధాన రోడ్డులో నిలిచిన నీరు


తిలక్‌నగర్ కాలనీ రోడ్డు దుస్థితి..

నిత్యం నరకమే..!


ద్వారకానగర్ కాలనీ ప్రధాన రోడ్డులో పరిస్థితి


నర్సస్ కాలనీ ప్రధాన రోడ్డులో ఇలా..

- కొద్దిపాటి వర్షానికే జలమయమవుతున్న విలీన కాలనీలు
- రోడ్లపైనే నిలిచిపోతున్న నీరు
- రాకపోకలకు తప్పని పాట్లు

శ్రీకాకుళం రూరల్: కొద్దిపాటి వర్షానికే శ్రీకాకుళం పరిధిలోని పలు కాలనీలు జలమయమవుతున్నారు. రోడ్లపై రోజుల తరబడి నీరు నిలిచిపోతుండటంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో విలీనమైన చాపురం పంచాయతీ పరిధిలోని డీసీసీబీ కాలనీ, నర్సెస్ కాలనీ, తిలక్‌నగర్, ద్వారకానగర్ కాలనీ తదితర ప్రాంతాలు కొద్దిరోజులకే నీటితో నిండి దర్శనమిస్తున్నాయి. ప్రధాన రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో కాలనీవాసులు, వాహనచోదకులు నిత్యం అవస్థలు పడుతున్నారు. కాలువలన్నీ వర్షపు నీటితో నిండిపోవడంతో రోడ్లపై అడుగులోతు నీరు నిలిచిపోయింది. దీనికితోడు ఖాళీ ప్రదేశాల్లో పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో దోమలు, విష కీటకాలతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

చినుకుపడితే చిత్తడే..



చాపురం పంచాయతీ శ్రీకాకుళం మున్సిపాల్టీలో విలీనం అయ్యాక మేమంతా నరకం చూస్తున్నాం. ఒకప్పుడు పంచాయతీలో ఉండటంతో పిలవగానే సర్పంచ్ ఎవరినో ఒకరిని పంపి సమస్య పరిష్కరించేవారు. మున్సిపాల్టీలో ఎవరికి సమస్య చెప్పుకున్నా పరిష్కరించే వారే కరువయ్యారు. – సాయి, డీసీసీబీ కాలనీ

సమస్యలు పరిష్కరించాలి



వర్షాకాలం వస్తే కాలనీలు జలమయమవుతున్నాయి. ముందస్తు స్పెషల్ డ్రైవ్ చేపడితే బాగుంటుంది. రోడ్లపై ఉన్న నీరును ముందుగా తోడించి ప్రమాదాలు జరగకుండా చూడాలి. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలి. – గూనాపు రమేష్, తిలక్‌నగర్

డీఎల్ఎస్ఏ కార్యదర్శిని కలిసిన బార్ ప్రతినిధులు


హరిబాబును కలిసిన అసోసియేషన్ ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా బదిలీపై వచ్చిన సీనియర్ సివిల్ జడ్జి హరిబాబును జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తంగి శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పిట్టా దామోదరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు ఇప్పిలి సీతరాజు, స్టేట్ బార్ మెంబర్ గేదెల వాసుదేవరావు, జాయింట్ సెక్రటరీ భవానీ ప్రసాద్, కొమ్ము రమణమూర్తి, కొమర శంకర్, జి.వనజాక్షి, ఆగూరు ఉమామహేశ్వరరావు, పి.వి. రమణరావు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరిలో అధిక దిగుబడులకు సూచనలు


రైతులతో మాట్లాడుతున్న బోర్డు సభ్యులు, అధికారులు

రణస్థలం: కొబ్బరిలో అధిక దిగుబడులు సాధించాలంటే నిర్దేశిత మోతాదులోనే ఎరువులు వినియోగించాలని కొబ్బరి అభివృద్ధి బోర్డు డైరెక్టర్, కోయింబత్తూరు ఆర్వో ఈ.అరవాజ్ సూచించారు. రణస్థలం మండలం అక్కయ్యపాలెం, మెంటాడ గ్రామాల్లోని కొబ్బరి తోటలను కొబ్బరి అభివృద్ధి బోర్డు సభ్యులు పరిశీలించారు. రైతులకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో కొబ్బరి బోర్డు కొచ్చి డిప్యూటీ డైరెక్టర్ ఆర్.జయంత్, విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.కుమార్‌వెల్, గుంటూరు హార్టికల్చర్ డీడీ ఆర్.రామ్మోహన్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖరన్, జిల్లా ఉద్యానవన అధికారి ఆర్.వి.వి.ప్రసాద్, మండల ఉద్యానవన అధికారి టి.అమరేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో పది గొర్రెపిల్లలు మృత్యువాత


చనిపోయిన గొర్రె పిల్లలు

రణస్థలం: వల్లభరావుపేటలో కొరగాన సూర్యనారాయణకు చెందిన గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మృత్యువాతపడ్డాయి. పాతర్లపల్లి సమీపంలోని షెడ్‌లో నాలుగు నెలల వయసు గల 10 గొర్రె పిల్లలను ఉంచగా శుక్రవారం తెల్లవారుజామున కుక్కలు చొరబడి చంపేశాయి. విషయం తెలుసుకున్న వీఆర్వో పి.సుబ్రహ్మణ్యం చనిపోయిన గొర్రెలను పరిశీలించారు.

పరిసరాల శుభ్రత పాటించాలి


సీజనల్ వ్యాధులపై సూచనలిస్తున్న ఈవోపీఆర్‌డీ ప్రకాశరావు

రణస్థలం: వ్యాధుల సీజన్ నేపథ్యంలో పాఠశాల పరిసరాలతో పాటు తాగునీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచాలని ఈవోపీఆర్‌డీ వి.ప్రకాశ్‌రావు సూచించారు. చిల్లపేటరాజాంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శుక్రవారం పరిశీలించారు. ఐ.వి.ఆర్.ఎస్ ఫోన్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.శ్రీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవతార వైభవం

రథయాత్ర ఉత్సవాలలో భాగంగా జగన్నాథ స్వామి వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తున్నాడు. స్వామివారిని శుక్రవారం గుజరాతిపేటలో రామలింగ ప్రతిష్టావతారంలో, ఇలిసిపురంలో కృష్ణావతారంలో, పాండ్రంగి వీధిలో సత్యనారాయణ స్వామి అవతారంలో, మొండేటివీధిలో పరశురాముని అవతారంలో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు

– శ్రీకాకుళం కల్చరల్


గుజరాతిపేటలో రామలింగ ప్రతిష్టావతారంలో జగన్నాథుడు


ఇలిసుపురంలో కృష్ణావతారంలో..


పాండ్రంగి వీధిలో సత్యన్నారాయణ స్వామిగా..


మొండేటివీధిలో పరశురాముడిగా..

శాకంబరిగా లలితా దేవి



నగరంలోని పాండ్రంగి వీధిలో లలితాదేవి పీఠంలో జరుగుతున్న వారాహి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని శుక్రవారం శాకంబరిగా అలంకరించారు. పీఠం నిర్వాహకులు వేదుల సూర్యనారాయణశర్మ అమ్మవారికి పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు లలితాసహస్ర నామ పారాయణ చేశారు. – శ్రీకాకుళం కల్చరల్

సంతోషిమాతకు అన్నాభిషేకం



పాతశ్రీకాకుళంలోని సంతోషిమాత ఆలయంలో అమ్మవారి జన్మదినం సందర్భంగా శుక్రవారం అన్నంతో అభిషేకం చేశారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకాలు, శ్రీసూక్త విధానేన షోడశోపచార సహిత సహస్రనామ కుంకుమార్చనలు, సూర్యనమస్కారాలు, శ్రీచక్రార్చన, నవచండీ పారాయణ, మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, సకల దేవతలకు హవనం నిర్వహించారు. – శ్రీకాకుళం కల్చరల్

సామూహిక కుంకుమ పూజలు



బలగ నాగావళి తీరంలోని బాలా త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చనలు, హోమాలు, యంత్ర పూజలు, ద్వాదశ హారతులు జరిగాయి. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. – శ్రీకాకుళం కల్చరల్

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రీకాకుళం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు కార్మికులతో కలిసి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

8న ఎచ్చెర్ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- వైఎస్సార్ సీపీ శ్రేణులంతా హాజరుకావాలి
- ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ పిలుపు

రణస్థలం: మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ పేరుతో రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహణకు సంబంధించి ఈ నెల 8న ఎచ్చెర్ల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. జె.ఆర్.పురం పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వర వేదికలో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ సమావేశానికి జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు. అదే రోజు ఉదయం 9 గంటలకు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా అన్ని మండలాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని కోరారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు నేతింటి నీలమప్పడు, ఎంపీపీ ప్రతినిధులు మీసాల వెంకటరమణ, రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు బల్లాడ హేమామాలిని రెడ్డి, కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షులు గొర్లె శ్రీనివాసరావు, దన్నాన రాజీనాయుడు, బోర సాయిరాం, డోల వెంకటరమణ, నాయకులు లుకలాపు శ్రీనివాసరావు, రాయపురెడ్డి భుజంగరావు, జరుగుళ్ల శంకరరావు, బల్లాడ జనార్దన్ రెడ్డి, మీసాల శ్రీనివాసరావు, వాళ్లే దాలినాయుడు, మహంతి అప్పలనాయుడు, గంట్యాడ సత్యం, కునుకు కన్నప్పడు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత అల్లూరి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగం, వీరత్వం యువతకు మార్గదర్శకం కావాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో మన్యం వీరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో చేసిన సేవలను కొనియాడారు. శ్రీకా కుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


ఎచ్చెర్ల: కుశాలపురంలో అల్లూరికి నివాళులు అర్పిస్తున్న అక్షయ సేవా సమితి ప్రతినిధులు


శ్రీకాకుళం పాతబస్టాండ్: అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసిన కలెక్టర్, జేసీ తదితరులు


శ్రీకాకుళం కల్చరల్: అల్లూరి జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న వీహెచ్‌పీ ఉపాధ్యక్షుడు శ్రీరంగం మధుసూదనరావు


శ్రీకాకుళం రూరల్: నైరా వ్యవసాయ కాలేజీలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు, విద్యార్థులు


రణస్థలం: మహనీయుల చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేత పిన్నింటి సాయికుమార్


శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరంలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రతినిధులు


శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య కాలేజీలో అల్లూరి చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న కళాశాల ప్రతినిధులు, విద్యార్థినులు


శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): పీఎన్ కాలనీ జంక్షన్‌లో అల్లూరి విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఘనంగా రంగా జయంతి వేడుకలు


వంగవీటి రంగా విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు, అభిమానులు

ఎచ్చెర్ల: లావేరు మండల కేంద్రంలో శుక్రవారం వంగవీటి మోహనరంగా 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సుభద్రాపురం జంక్షన్‌వద్ద భారీ ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకుడు పల్లంట వెంకటరామారావు మాట్లాడుతూ వంగవీటి సేవలు, త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వచ్చిన అభిమానుల పాల్గొన్నారు.